సీజన్‌కు ముందే విత్తన వేరుశనగ

- ఆర్‌బీకేల్లో ప్రారంభమైన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- తొలి రోజు రైతుల నుంచి విశేష స్పందన

విత్తన కేటాయింపు, నమోదు ఇలా..

నియోజక వర్గం	అవసరమైన విత్తనం (క్వింటాళ్లలో)	తొలి రోజు నమోదు చేసుకున్న రైతుల సంఖ్య
రాయదుర్గం	16,300	271 మంది
కళ్యాణదుర్గం	22,500	292 మంది
ఉరవకొండ	11,700	286 మంది



జుంజురంపల్లి ఆర్‌బీకే వద్ద విత్తన వేరుశనగ బస్తాలను దించుతున్న దృశ్యం

రాయదుర్గం: ఖరీఫ్ సీజన్ ఆరంభానికి ముందే విత్తన వేరుశనగ పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రైతు అవసరాలకు తగ్గట్టుగా విత్తనం, ఎరువులు సమకూర్చేందు కోసం ముందస్తుగా ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలు పెట్టింది. తొలి రోజు రైతుల నుంచి విశేష స్పందన లభించింది. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజక వర్గాల పరిధిలో 3,02,420 హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా, గతేడాది విస్తారంగా వర్షాలు కురవడం వల్ల 3,05,239 హెక్టార్లలో ఖరీఫ్ పంటలు రికార్డు స్థాయిలో సాగులోకి వచ్చాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాయదుర్గంలో 16,300 క్వింటాళ్లు, కళ్యాణదుర్గంలో 22,500 క్వింటాళ్లు, ఉరవకొండలో 11,700 క్వింటాళ్ల విత్తన వేరుశనగను ఆర్‌బీకేలకు సర్దుబాటు చేశారు. క్వింటా వేరుశెనగ రూ.9,300 కాగా అందులో ప్రభుత్వ రాయితీ రూ.3,720 కేటాయించారు. రైతు వాటాగా రూ.5,580 చెల్లించాల్సి ఉంది. 30 కిలోల బస్తాకైతే రూ.1,674 చెల్లించి ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. కాగా తొలి రోజు సుమారు 849 మంది రైతులు నమోదు చేసుకున్నారు.

గ్రామాలకు చేరుతున్న విత్తన వేరుశనగ

టీడీపీ హయాంలో సిఫార్సులు ఉన్న వారికే రాయితీ విత్తనం దక్కేది. అర్హులైన రైతులు అన్నపానీయాలు మాని మూడు రోజుల పాటు మండల కేంద్రాల్లోని కార్యాలయాల వద్ద క్యూల్లో నిలిస్తేగాని టోకన్ దక్కని పరిస్థితి. ఈ కారణంగా బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేస్తూ ఆర్థికంగా నష్టపోయే వారు. ఈ ఇబ్బందులను కళ్లారా చూసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటైనా రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను రైతు చెంతకే చేర్చేలా శ్రీకారం చుట్టారు. దీంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఊర్లోనే విత్తనం అందిస్తున్నారు



రైతు సంక్షేమం కోసం సీఎం జగన్ పెద్దపీట వేస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఊర్లోనే ఆర్‌బీకేల ద్వారా నాణ్యమైన విత్తనం, ఎరువులు అందిస్తున్నారు. ఆర్‌బీకే వద్దకు వెళ్లితే పది నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. నేల దుక్కులు కూడా మొదలు పెట్టకనే ఇంటికే విత్తన వేరుశనగ చేర్చుతున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ మాత్రమే. విత్తు నుండి విపత్తు దాకా అన్ని విధాల వెన్నంటే నిలుస్తున్న సీఎం జగన్‌కు రైతులంతా రుణపడి ఉంటాం.

– నాగిరెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు, గుమ్మఘట్ట

విత్తన వేరుశనగ నాణ్యతలో రాజీపడొద్దు



విత్తన నాణ్యతను పరిశీలిస్తున్న ఏడీఏ

కూడేరు: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో అందించే విత్తన వేరుశనగ నాణ్యతలో రాజీ పడవద్దని అనంతపురం డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ వెంకటరాముడు సూచించారు. కూడేరు గోడౌన్‌లో నిల్వ ఉంచి విత్తన వేరుశనగను ఆయన పరిశీలించారు. నాణ్యమైన విత్తన వేరుశనగను రైతులకు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని .. నాణ్యత లేని వేరుశనగ వస్తే అనుమతించవద్దని వెనక్కి పంపాలని ఏఓ విజయ కుమార్‌కు ఆదేశించారు. విత్తన వేరుశనగ కోసం ఎంత మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరా తీశారు. ఈ నెల 20 నుంచి విత్తన వేరుశనగ పంపిణీ చేసేలా చర్యలు చేపడుతున్నామని , రైతులు తొందరగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్బీకే చైర్మన్ బొజ్జన్నయాదవ్, వైఎస్సార్ సీపీ నేతలు తిమ్మారెడ్డి, రామాంజనేయులు, క్రిష్టప్ప, ఏఈఓ శైలజ, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌బీకేల్లో విత్తన రిజిస్ట్రేషన్ ప్రారంభం

కుందుర్పి: ఖరీఫ్‌కు సంబంధించి విత్తన వేరుశనగ అవసరమైన రైతులు ఆయా గ్రామాల ఆర్‌బీకేల్లో నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఓ మహేష్ సూచించారు. సోమవారం మండలంలోని 16ఆర్‌బీకేల్లోనూ రిజిస్ట్రేషన్ ప్రారంభించామని, జూన్ ఒకటి నుంచి వేరుశనగ పంపిణీ చేస్తామన్నారు.

రాయదుర్గం రూరల్: ప్రభుత్వం సబ్సిడీతో అందించే విత్తన వేరుశనగ కోసం ఆయా రైతు భరోసా కేంద్రాల పరిధిలోని రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని ఏడీఏ లక్ష్మానాయక్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే రైతులకు వేరుశనగ పంపిణీ చేస్తామన్నారు. ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేసే రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బొమ్మనహాళ్: రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్‌లో విత్తన వేరుశనగ పంపిణీ కోసం రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి అహమ్మద్ బాషా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న 15 రైతు భరోసా కేంద్రాల్లో విత్తన వేరుశనగ పంపిణీ ఉంటుందన్నారు.

కణేకల్లు: రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయనుందని ఆసక్తి గల రైతులు ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఓ శ్రవణ్‌కుమార్ సూచించారు. మండలానికి కే–6 వేరుశనగ విత్తనాలు 4,100 క్వింటాళ్లు కేటాయించారన్నారు. గరిష్టంగా ఒక్కో రైతుకు మూడు బస్తాల వరకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బొమ్మనహాళ్... బెళుగుప్ప: ప్రభుత్వం మొదట విడతగా మండలానికి 1800 క్వింటాళ్ల సబ్సిడీ విత్తన వేరుశనగ కేటాయించినట్లు వ్యవసాయాధికారి పృథ్వీసాగర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విత్తన వేరుశనగ అవసరమైన రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రాల్లో మంగళవారం నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు.

క్లుప్తంగా

కో–ఆప్షన్ సభ్యుడి మృతి జీర్ణించుకోలేనిది



మృతదేశం వద్ద నివాళులర్పిస్తున్న విప్ కాపు

రాయదుర్గం: డి హీరేహాళ్ మండల కో–ఆప్షన్ సభ్యుడు ఇసాక్ మృతి జీర్ణించుకోలేనిదని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం వారి స్వగృహం వద్దకు పార్టీ నాయకులతో కలసి చేరుకుని మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. విప్ వెంట ఎంపీపీ ఎం.పవిత్ర, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జెడ్పీటీసీ హసీనాబాను, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహసీల్దార్ బసవకుమార్, పార్టీ నాయకులు సింగాడి జగదీష్, తొండె వెంకటేశులు, హోటల్ నాగయ్య పాల్గొన్నారు.

ఘనంగా కొల్లాపురమ్మ గోపుర ప్రతిష్ట



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న శ్రీచరణ్

కుందుర్పి: మండలంలోని బోధపల్లిలో గ్రామ దేవత కొల్లాపురమ్మ గోపుర ప్రతిష్ట మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమర్చాన, గ్రామోత్సవం చేపట్టారు. సాయంత్రం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బీజప్ప, సర్పంచ్ మహదేవమ్మ, ఆలయ కమిటీ సభ్యుడు బాధపల్లెప్ప పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, బ్రాహ్మణి సోషియల్ వెల్ఫేర్, రూరల్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే శిబిరాన్ని ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి విచ్చేస్తారన్నారు. మండలవాసులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వ్యక్తి అదృశ్యం



నూర్ మహమ్మద్

బొమ్మనహాళ్: మండల కేంద్రానికి చెందిన నూర్ మహమ్మద్ అనే వ్యక్తి నాలుగు రోజుల కిందట బళ్లారిలోని ఆస్పత్రికి వెళ్తున్నట్లు చెప్పి అదృశ్యమైనట్లు ఎస్‌ఐ శివ తెలిపారు. తన భర్త కనిపించడం లేదని భార్య తెహరాన్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివ తెలిపారు.

పేదలకు అండగా 'వైఎస్సార్ బీమా'

రాయదుర్గంటౌన్: వైఎస్సార్ బీమా పథకం పేదలకు అండగా ఉంటుందని మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా అన్నారు. పట్టణంలోని 14వ వార్డు కోతిగుట్టలో ఇటీవల అనారోగ్యంతో ఏపీ గోపాల్ అనే వ్యక్తి మృతి చెందాడు. వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు తక్షణ నగదు సాయాన్ని మంగళవారం బాధిత కుటుంబానికి చెందిన నామిని, మృతురాలి భార్య సంధ్యకు అందజేశారు. మిగతా రూ.90 వేలు త్వరలో నామినీ ఖాతాకు జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, కౌన్సిలర్లు డిష్ గోవిందు, ఫక్రుద్దీన్, వార్డు ఇన్‌చార్జ్‌లు బషీర్ అహ్మద్, గంగాధర్, గోరంట్ల సత్యనారాయణ, ఓబు, పవన్‌కుమార్, కొలిమి ఆనంద్, వలి రావు, సచివాలయ ఉద్యోగులు శ్రీనివాసులు, నూర్ మొహమ్మద్, సరోజ పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి

కూడేరు: ఉపాధి హామీ పథకం ద్వారా హార్టికల్చర్ పథకం కింద చిన్న, సన్నకారు రైతులు పండ్ల మొక్కల పెంపకానికి ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ తులసీ ప్రసాద్ మంగళవారం తెలిపారు. మామిడి, చీనీ, జామ, సపోట తదితర మొక్కల పెంపకం చేసుకోవచ్చన్నారు. రైతులే మొక్కలు తెచ్చుకొని వంద శాతం సంరక్షించుకుంటే ప్రభుత్వం మూడేళ్ల పాటు పెంపకం నిర్వాహణ బిల్లును అందజేస్తుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఉపాధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సంక్షేమమే పరమావధిగా జగనన్న పాలన



కంబదూరు: లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



రాయదుర్గం: లబ్ధిదారుడికి బుక్‌లెట్ అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కంబదూరు: రాష్ట్రంలో సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు.మంగళవారం మండలంలోని తిప్పేపల్లి, నూతిమడుగు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. అలాగే సంబంధిత అధికారులతో మాట్లాడి స్థానిక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు.రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధానంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా అవినీతికి అస్కారం లేకుండా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ)ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి సంక్షేమ నగదును అందజేస్తున్నారన్నారు. బీసీ కులాల సంక్షేమనాకి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్‌యాదవ్, వైస్ ఎంపీపీలు భీమేష్, తిమ్మరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, సర్పంచ్‌లు రాజగోపాల్, శివ, చెన్నయ్య, ఎంపీటీసీ సరస్వతి, నాయకులు ముకుంద, నాగేంద్ర, నాగరాజు, పెద్ద ఎర్రిస్వామి, కుళ్లాయప్ప, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలోనూ సంక్షేమం

డి హీరేహాళ్(రాయదుర్గం): పార్టీలు, కులమతాలు చూడకుండా అర్హతే ప్రమాణికంగా పైసా లంచం లేకుండా నేరుగా డీబీటీ పద్ధతిలో నగదు, గడప గడపకూ సంక్షేమ పథకాలు చేర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. డి హీరేహాళ్ మండలంలోని నాగలాపురంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, అధికారులు, వలంటీర్లతో కలసి విప్ ఇంటింటికీ వెళ్లారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిపై వివరిస్తూ బుక్‌లెట్ అందజేశారు. విప్ మాట్లాడుతూ వివక్ష మాటే లేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ విశేష కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో అందుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అధికారం కోసం 600ల అపద్దపు హామీలిచ్చి మోసం చేసిన ద్రోహి చంద్రబాబు అని విప్ కాపు ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ భూస్థాపితం అవుతుందన్నారు.

'కాలవా' నీ డ్రామాలు కట్టిపెట్టు

కాలవా.. నీ డ్రామాలు ఇక కట్టిపెట్టు, నీ కన్నా అవినీతి పరుడు మరొకరు ఉండరని విప్ కాపు మండిపడ్డారు. నీ హయాంలో అభివృద్ధి కన్నా అవినీతే ఎక్కువ జరిగిందని, ఈ విషయాన్ని సాక్షత్తు నీ మానస పుత్రికగా చెప్పుకునే ఈనాడులోనే 'మంత్రి ఇలాకాలో కంత్రీల కులాసా' అంటూ పెద్ద అక్షరాతో అచ్చేసిన కథనం మరిచావా అంటూ ప్రశ్నించారు. ఇసుక, మట్టి ఆఖరుకుకు మరుగుదొడ్లలోనూ దోచుకుంది మీరు కాదా..? అని నిలదీశారు. నీ డబ్బా సెల్ఫీలను ప్రజలు ఏమాత్రం విశ్వశించడం లేదని, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని నీవు సెల్ఫీలు తీసుకోవడం వల్ల ప్రయోజనం లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్‌రెడ్డి, సర్పంచులు మల్లికార్జున, పరమేష్, మల్లికార్జున, ఎంపీటీసీ శివలింగ, గోవిందు, నాయకులు అంజిరెడ్డి, జయరామిరెడ్డి, బసవరాజు, గన్నిగౌడ, ఆనంద, నరసింహ, తిమ్మనగౌడ, రవికుమార్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహసీల్దార్ బసవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

వజ్రకరూరు: మండలంలోని రాగులపాడు గ్రామంలో ఉన్న ఏపీ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆదినారాయణ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. 3వ తరగతిలో 40 సీట్లు ఉండగా ఎస్టీలకు 30, ఎస్సీలకు 5, బీసీలకు 2, ఓసీలకు 1, ఏతఈ క్యూలకు 1, పీహెచ్‌సీలకు 1 సీటు చొప్పున కేటాయించామన్నారు. అలాగే 4వ తరగతి నుంచి 9వతరగతి వరకు 113 ఖాళీలు ఉండగా వీటిని కేవలం ఎస్టీ విద్యార్థులతో భర్తీ చేస్తామన్నారు. 4వ తరగతిలో 40 సీట్లు, 5వ తరగతిలో 33 సీట్లు, 6వ తరగతిలో 24 సీట్లు,7వ తరగతిలో 1 సీటు, 8వ తరగతిలో 14 సీట్లు, 9వ తరగతిలో 1 సీటు ఖాళీలున్నాయన్నారు.అర్హులైన విద్యార్థులు ఈనెల 30లోపు నేరుగా రాగులపాడు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థులను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 9542655088 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేడు ఆధార్ సెంటర్ ప్రారంభం

కూడేరు: మండల కేంద్రంలోని సచివాలయం–2లో ఆధార్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా మంగళవారం తెలిపారు. సెంటర్లో ఆధార్‌లో పేర్లు, అడ్రస్ తదితర మార్పులు, చేర్పులు, ఇతర సేవలను అందజేస్తామన్నారు. మండలవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రధానోపాధ్యాయుడి మృతి



రామ్మోహన్‌నాయుడు (ఫైల్)

బ్రహ్మసముద్రం: మండలంలోని వేపులపర్తి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కె. రామ్మోహన్ నాయుడు మంగళవారం మృతి చెందినట్లు ఎంఈఓ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. హెచ్‌ఎం మృతిపై తహసీల్దార్ బాలకిషన్, ఎంఈఓ ఓబుళపతి, వేపులపర్తి గ్రామస్తులు, ఉపాధ్యాయులు సానుభూతి తెలిపారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి



ఉరవకొండ: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



బొమ్మనహాళ్: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కళ్యాణదుర్గం : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఉరవకొండ/కూడేరు/బెళుగుప్ప/బొమ్మనహాళ్/కళ్యాణదుర్గం: డెంగీ వ్యాధిపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉరవకొండ పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఉరవకొండ, రాకెట్ల వైద్యాధికారులు వినీత, సబిత మాట్లాడుతూ వారానికి ఒకసారి డ్రైడే పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ డెంగీపై అవగాహన కల్పించారు. అలాగే ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది మానవహారంగా ఏర్పడి డెంగీ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మీనాయక్, ఆరోగ్య కార్యకర్తలు వెంకటేష్, రాఘవేంద్ర, ఆనంద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కూడేరు మండలంలోని కూడేరు, ముద్దలాపురం గ్రామాల్లో వైద్యాధికారులు, సిబ్బంది ర్యాలీ చేపట్టారు. మండల వైద్యాధికారులు సరిత , లక్ష్మీనారాయణ, సీహెచ్‌ఓ మోహన్‌బాబు, సూపర్ వైజర్లు రవీంద్ర, వెంకటలక్ష్మమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ రాణి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. బెళుగుప్ప మండలంలోని కాలువపల్లిలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి కార్తీక్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, పీహెచ్‌ఎన్ సరోజమ్మ, హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర, సిబ్బంది వసంత, వీరశేఖర్, అజయ్, విజయ్‌భాస్కర్, ఉమాదేవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే బొమ్మనహాళ్ మండలంలోని శ్రీధరఘట్ట, గోనేహాళ్, ఉద్దేహాళ్ గ్రామాల్లో జాతీయ డెంగీ దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతాభార్గవి, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, సూపర్‌వైజర్ ఉమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, నాగరత్న, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కళ్యాణదుర్గం పట్టణంలోని సీహెచ్‌సీలో డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ డెంగీ దినోత్సవం నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అబ్దుల్ ఖాధర్, సీహెచ్ సీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

క్రీడల్లో ఉన్నత లక్ష్యాలు అందుకోవాలి



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

వజ్రకరూరు: క్రీడల్లో ఉన్నత లక్ష్యాలు అందుకోవాలని మాజీ ఎంపీపీ రామచంద్ర, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు నంచర్ల లాలెప్ప అన్నారు. మంగళవారం మండ లంలోని కొనకొండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.భీమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భీమా సూపర్ ఛాలెంజర్‌కప్(2) క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. ఆర్గనైజర్లు మాట్లాడుతూ టోర్నీకి మొత్తం 88 జట్లు పేర్లు నమోదు చేసుకున్నాయన్నారు. విన్నర్ జట్టుకు రూ.50,116, రన్నర్ జట్టుకు రూ.25,116 అందజేస్తామన్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌ల్లో వేల్పుమడుగు జట్టుపై కొనకొండ్ల జట్టు, పాలికి జట్టుపై పెంచలపాడు జట్టు విజయం సాధించాయి. కార్యక్రమంలో ఆర్గనైజర్లు దేవేంద్ర, చిన్నరాజా, చుక్కా రామాంజి, రాజేష్, కుమ్మర శాలివాహన సంఘం నాయకుడు అంజి, వడ్డెర సంఘం నాయ కుడు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కంబదూరు: మండలంలోని నూతిమడుగు సీపీ తండా గ్రామంలో బుధవారం ఉదయం 6.30 గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి 'వైఎస్సార్ కంటి వెలుగు'

కణేకల్లు: కణేకల్లు–2 గ్రామ సచివాలయంలో బుధవారం నుంచి వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు యర్రగుంట పీహెచ్‌సీ డాక్టర్ విజయకుమార్ నాయక్ తెలిపారు. సచివాలయంలో ఉదయం 11.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతోందని ఆయన తెలిపారు.

లక్ష్యసాధనకు కృషిచేయాలి

వజ్రకరూరు: లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ల నిర్మాణం, ఓటీఎస్, పెన్షన్ పంపిణీ, పరిశుభ్రత మెరుగుపరచడం, ఎస్‌డీసీ సుస్థిరాభివృద్ధి లక్ష్యసాధన, మహిళల స్థితి గతులు మెరుగు పరచడం, ప్రధాన మంత్రి బీమా పథకాల రెన్యూవల్ తదితర వాటిపై సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అమర్‌నాథ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

వజ్రకరూరు: గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి మునెమ్మ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో తొమ్మిదవరోజు సమ్మర్ క్యాంపును ఘనంగా నిర్వహించారు.

ముస్లింల పక్షపాతి సీఎం జగన్

రాయదుర్గంటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ రాయదుర్గం పట్టణ కన్వీనర్ ముస్తాక్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్‌యాత్రకు వెళ్లే వారిపై పడుతున్న అదనపు భారాన్ని ప్రభుత్వమే భరించేలా ఉత్తర్వులు జారీ చేయడంపై ముస్లిం సమాజం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నుంచి ఏపీ కోటా కింద హజ్ యాత్రకు వెళుతున్న 48 మందికి మేలు జరిగేలా ఒక్కొక్కరిపై పడే అదనపు భారం రూ.80 వేలను ప్రభుత్వమే భరిస్తుండడం సీఎం వైఎస్ జగన్ పెద్ద మనస్సుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఏపీలో యాజ్‌యాత్రకు వెళుతున్న 1,813 మందికి మేలు జరుగుతుందన్నారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కుందుర్పి: మండలంలోని మాయదార్లపల్లి–కుందుర్పి మార్గంలో మంగళవారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మాయదారులపల్లికి చెందిన మల్లికార్జున ద్విచక్రవానంలో కుందుర్పికి బయలుదేరాడు. అదే సమయంలో ఏళ్లచింతకు చెందిన హనుమంతరాయుడు, భీమప్ప మరో ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి బయలుదేరారు. బొమ్మాజిపల్లి సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో భీమప్ప, మల్లికార్జునకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని 108లో అనంతపురానికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత

వజ్రకరూరు: మొక్కల పెంపకం అందరి బాధ్యత అని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కరీముల్లా అన్నారు. మంగళవారం మండలంలోని ఎస్ఎస్‌పీ తండా, పందికుంట గ్రామాల్లో మొక్కల పెంపకం, ప్రకృతిని కాపాడటం, జంతువులను ప్రేమించడం తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలా మొక్కలు నాటాలన్నారు. ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పందికుంట ఎఫ్‌బీఓ సతీష్, పామిడి, గుత్తి సెక్షన్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.